క్లుప్తంగా

ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం



ఎంపీ రంజిత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

పహాడీషరీఫ్: ఈ నెల 9నుంచి నిర్వహించనున్న పహాడీషరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ఎంపీ రంజిత్‌రెడ్డిని పార్టీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పందెం కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన్ను కలిసి శుక్రవారం ఆహ్వానపత్రిక అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే టీకేఆర్

కందుకూరు: మండల పరిధిలోని రాచులూరులో నూతనంగా నిర్మించనున్న శివాలయం, రామాలయాల నిర్మాణానికి టీకేఆర్ విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, సెక్రటరీ హరినాథ్‌రెడ్డి, కోశాధికారి అమర్‌నాథ్‌రెడ్డి శుక్రవారం రూ.50వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచులూరు సర్పంచ్ శ్రీనివాస్‌చారి, రైతు బంధు అధ్యక్షుడు కృష్ణ రాంభూపాల్‌రెడ్డి, నాయకుడు సదానంద్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్‌యాదవ్

పహాడీషరీఫ్: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు అండగా ఉంటుందని బడంగ్‌పేట్ 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్ అన్నారు. మామిడిపల్లి గ్రామానికి లాల్ గీత అనారోగ్యంతో చికిత్స తీసుకున్నారు. ఆమె కార్పొరేటర్ సాయంతో సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంత్రి సిఫారసు మేరకు రూ.22,500 మంజూరయ్యాయి. ఈ చెక్కును బాధిత కుటుంబానికి కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్, నాయకులు సురేశ్‌గౌడ్, అశోక్ ముదిరాజ్, మంకాల శ్రీశైలం, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ అమలు చేయాలి

తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ డిమాండ్



సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

హుడాకాంప్లెక్స్: వేతన సవరణ అమలు చేయాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో 7వ రోజు శుక్రవారం భోజన విరామ సమయంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో యూనియన్ ప్రతినిధులు, సర్కిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజేశ్వరిమాతకు ప్రత్యేక పూజలు



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివుడికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అమ్మవారికి ప్రీతియైన శుక్రవారం కావడంతో మహిళలు దర్శనానికి పోటెత్తారు. కార్యక్రమంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

‘మినీ ఫంక్షన్‌హాల్’ సిద్ధం



కమలానెహ్రూనగర్‌లోని మినీ ఫంక్షన్‌హాల్

- శుభకార్యాలకు, సమావేశాలకు వేదికకానున్న హాల్
- స్థానికుల హర్షం

మీర్‌పేట: ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా వచ్చిన డబ్బుల్లో ఎక్కువ శాతం ఫంక్షన్‌హాల్ కోసం, తదితర ఖర్చుల కోసం వాడుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం జీహెచ్‌ఎంసీతో పాటు శివారు మున్సిపాలిటీల్లోని పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లో మినీ ఫంక్షన్ హాళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట కార్పొరేషన్‌లో పేదలు నివసించే లెనిన్‌నగర్, జిల్లెలగూడ కమలానెహ్రూనగర్‌లలో మినీ ఫంక్షన్‌హాళ్లను మంజూరు చేశారు. ఇప్పటికే 39వ డివిజన్ పరిధి కమలానెహ్రూనగర్‌లో రూ.50 లక్షల వ్యయంతో మినీ ఫంక్షన్‌హాల్‌ను అన్ని హంగులతో నిర్మించి అందుబాటులోకి తీసుకురావడంతో ఇటీవలే వివాహం కూడా జరిగింది.

500 మంది సామర్థ్యం

మినీ ఫంక్షన్‌హాల్‌ను 500మంది సామర్థ్యంతో విశాలంగా నిర్మించారు. చిన్న శుభకార్యాలతో పాటు వివాహాలు, విందులు, ఇతర కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా హాల్‌ను సౌకర్యవంతంగా నిర్మించడంపై ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై వివాహాలు, ఇతర శుభకార్యాలకు ఫంక్షన్‌హాళ్లను ఆశ్రయించే అవసరం ఉండదని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజల శుభకార్యాలకు ఆర్థికభారం తగ్గుతుందని స్థానికులు తెలిపారు.

పేదలకు ఉపయోగకరం



పేద ప్రజలు ప్రస్తుతం లక్షలు వెచ్చించి ఫంక్షన్‌హాళ్లలో శుభకార్యాలు చేసుకునే పరిస్థితి లేదని, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తమ ప్రాంతంలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మించారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. శుభకార్యాలతో పాటు ఇతర సభలు, సమావేశాలకు ఈ హాల్ వేదిక కానుంది.

– మాదరి సురేఖ, కార్పొరేటర్



వైభవంగా తిరు కల్యాణం

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ (ఈ–సిటీ) ఆదిలక్ష్మి అలివేలు మంగా సమేత బాలజీ వేంకటేశ్వర స్వామి తిరు కల్యాణోత్సవాలు శుక్రవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అలివేలు మంగా వేంకటేశ్వర స్వామి దంపతుల ఉత్సవ విగ్రహాలను గ్రామం నుంచి ఆలయం వరకు పల్లకీలో ఊరేగింపు నిర్వహించా రు. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో కందిపప్పు విక్రయ కేంద్రం



విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పాండు యాదవ్

మహేశ్వరం: సహకార సంఘం కార్యాలయంలో నాణ్యతతో కూడిన తాండూరు కంది పప్పు బ్యాగులను విక్రయిస్తున్నామని ఆసక్తి కలిగిన వినియోగదారులు కొనుగోలు చేయాలని మహేశ్వరం సహకార సంఘం చైర్మన్ మంచె పాండు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయంలో తాండూరు కంది పప్పు విక్రయ కేంద్రాన్ని ఆయన డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తాండూరు కంది పప్పుకు భౌగోళిక గుర్తింపు ఉందన్నారు. 10 కిలోల బ్యాగు రూ.1,400, 25 కిలోల బ్యాగు రూ.3,200 ధర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, సహకార సంఘం సీఈఓ ఎండీ.షఫీ, డైరెక్టర్లు బాలయ్య, నర్యా, సత్యనారాయణ, ఎం.జంగయ్య, జయమ్మ, అసిస్టెంట్ సీఈఓ అయిలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

తిరు కల్యాణోత్సవాలకు ఆహ్వానం



మంత్రి సబితారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ (ఈ–సిటీ)లో ఆదిలక్ష్మి అలివేలు మంగ సమేతా బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 3 నుంచి తిరుకల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయ పాలక మండలి సభ్యులు, పూజారులు విద్యా శాఖ మంత్రి సబితారెడ్డికి నగరంలోని ఆమె నివాసంలో శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వానించిన వారిలో ఆలయ పాలక మండలి చైర్మన్ నిమ్మగూడెం శ్రీనివాస్‌గౌడ్ కౌన్సిలర్లు రవినాయక్, సుమన్, బీఆర్‌ఎస్ నాయకులు రాజు ముదిరాజ్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్, పూజారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు కబ్జా చూపండి

కందుకూరు: మండల కేంద్రంలో సర్వే నంబర్ 788లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు కబ్జా చూపాలని సీపీఎం నాయకులు మంత్రి సబితారెడ్డిని కోరారు. శుక్రవారం నగరంలోని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు డి.రాంచందర్, మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2007లో 60 గజాల చొప్పున సర్టిఫికెట్లు అందించి కబ్జా చూపలేదన్నారు. గుట్టలు, రాళ్లను తొలగించడానికి అధికారులతో ఎస్టిమేట్ వేయించినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇటీవల ఆ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారన్నారు. పేదలకు న్యాయం చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు ఎ.కుమార్, బుట్టి బాల్‌రాజు, రాయి కంటి శేఖర్ తదితరులున్నారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి

మేయర్ దుర్గ

మీర్‌పేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ సూచించారు. 12వ డివిజన్ చింతలకుంటలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతుడు ప్రతీ ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అన్ని రకాల పరీక్షల అనంతరం అవసమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, నాయకులు దిండు భూపేష్‌గౌడ్, సిద్దాల పెద్ద బీరప్ప, జోజి తదితరులు పాల్గొన్నారు.

మూడు వేల మందికి అద్దాలు: ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాల్లో ఇప్పటికి వరకు 3వేల మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేశామని బడంగ్‌పేట కార్పొరేషన్ డిప్యూటి మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ ఎస్‌బీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ రాళ్లగూడం సంతోషితో కలిసి ప్రారంభించాన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.నవీన్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, కిరణ్, వెంకట్, కాలనీవాసులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇబ్రాం శేఖర్



కంటి అద్దాలు అందజేస్తున్న మేయర్ దుర్గ

700 మందికి ఒకటే టాయిలెటా..?

- రూ.20లక్షల చెక్కు ఇచ్చేందుకు వెళ్లిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల
- నిరాకరించిన ప్రిన్సిపాల్
- జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థుల ఇబ్బందులు



మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 700 మంది విద్యార్థులకు ఒకటే టాయిలెట్ ఉంటే ఎలా అని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన ఆయన శుక్రవారం కళాశాల పరిశీలించేందుకు వెళ్లారు. మౌలిక వసతుల కల్పనకు రూ.20లక్షల చెక్కు అందజేయగా ప్రిన్సిపాల్ రాణి నిరాకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకుని విరాళం ఇచ్చేందుకు వెళ్లినా ఉన్నతాధికారుల ఆదేశాల వలన ప్రిన్సిపాల్ నిరాకరించిందన్నారు. విద్యాశాఖ మంత్రి ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలా ఉంటే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇదే విషయమై గతంలో హైకోర్టు విద్యాశాఖ అధికారులకు నోటీసు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం సత్వరమే స్పందించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు సిద్దు ముదిరాజ్, పున్న గోవర్ధన్, జైన్‌బాబు, శివ, జంగయ్య, ఖలీల్, ప్రేమ్‌యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



స్కాలర్ షిప్‌లు అందుకున్న విద్యార్థులు

మహేశ్వరం: చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్, చిన్న తూప్ర,పెద్దమ్మ తండా, మాణిక్యమ్మగూడ, పులిమక్త, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో తరగతుల వారీగా ప్రతిభ చూపిన పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్ నియోజకవర్గ కన్వీనర్ ఇమ్మడి ప్రవీణ్ శుక్రవారం స్కాలర్‌షిప్ చెక్కులు అందజేశారు. మండల పరిధిలో మొత్తం 60మంది విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ చెక్కులు అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ సర్పంచ్ బస్వ శ్రీశైలంగౌడ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుట్టబాయి శ్రీను, నాయకులు చాకలి యాదయ్య, గొల్లూరు రాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైబ్రరీ సైన్స్ అధ్యాపకుడికి డాక్టరేట్

మంజు నాయక్‌ను అభినందించిన అధ్యాపక బృందం



మంజునాయక్‌ని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రమణమూర్తి, అధ్యాపకులు

మహేశ్వరం: మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రరీ సైన్స్ అధ్యాపకుడు రమావత్ మంజునాయక్ శుక్రవారం ఉస్మానియా వర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. లైబ్రరీ సైన్స్ విభాగంలో ‘ఏ బిబ్లియోమెట్రిక్ అనాలసిస్ ఆన్ రీసర్చ్ ప్రొడక్టివిటీ ఆఫ్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్’ అనే అంశంపై పరిశోధన చేసి వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.యాదగిరి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత దేశంలో సైన్స్ విభాగంలో ప్రచురణలు, విదేశాల్లో ప్రచురణలు వాటి మధ్య తారతమ్యాలను క్రోడీకరించి భవిష్యత్ తరాలకి రీసర్చ్‌పై ఆసక్తి పెంచాలని ఈ గ్రంథంలో పేర్కొన్నామన్నారు. ఈ డాక్టరేట్‌ను తన సోదరుడు దివంగత ఎస్‌ఐ రమేశ్‌నాయక్‌కు అంకితం చేస్తున్నామన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం షేరిపల్లి గ్రామానికి చెందిన రమావత్ మంజునాయక్ డాక్టరేట్ పొందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంజునాయక్‌ను మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రమణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఫాంహౌజ్‌లో మహిళ దారుణ హత్య

కందుకూరు: ఫాంహౌజ్‌లో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఈ సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ కృష్ణంరాజు కథనం ప్రకారం..హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన మధుకర్‌రెడ్డికి దాసర్లపల్లి శివారులో వ్యవసాయ క్షేత్రం ఉంది. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా ఓజిలి మండలం మునమాలి గ్రామానికి చెందిన భార్యాభర్తలు శైలజారెడ్డి, నరేందర్‌రెడ్డి కుమారుడు చెంచు కృష్ణారెడ్డితో కలసి వ్యవసాయ క్షేత్రంలో 2011 సంవత్సరం నుంచి సూపర్‌వైజర్‌గా పనులు చేస్తూ నివాసం ఉంటున్నారు. కాగా శుక్రవారం రాత్రి సమయంలో కుమారుడు సరుకులు తేవడానికి కడ్తాల్ వెళ్లాడు. సుమారుగా 8.30 గంటల సమయంలో శైలజారెడ్డి(42)ని ఎవరో కత్తితో పొడిచి చంపారు. కాగా భర్త మాత్రం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన భార్యను పొడిచి పారిపోయినట్లు పోలీసులకు సమాచారం అందించాడు. కాగా ఆ సమయంలో కొద్ది దూరంలో యజమాని తన కుటుంబంతో అక్కడే ఉన్నాడు. ఏసీపీ అంజయ్య ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. పోలీసులు క్లూస్ టీంకు సమాచారం అందించి దర్యాప్తు ప్రారంభించారు. ఇది సొంత మనుషుల పనే? లేక బయటి వారి పనా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరానికి ఆదరణ

ఆమనగల్లు: మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు డా.అఖిల్ ప్రారంభించారు. శిబిరంలో కామినేని ఆస్పత్రి వైద్యులు అఖిల్, రోహిణి, యశ్వంత్, విష్ణు, సరిత, నవ్య 245 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకొండ గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ లాలమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నర్సంపల్లి సర్పంచ్ హన్మానాయక్, స్థానిక నాయకులు బిక్కు, మహేశ్, శ్రీశైలం, చరణ్, రాజు, శ్రీను, రమేశ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గరుడ వాహన సేవ

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ కల్కిదోనగుట్ట గోపాలస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గరుడ వాహన సేవ ఘనంగా నిర్వహించారు. గోపాలస్వామి ఉత్సవ విగ్రహాన్ని గరుడ వాహన రథంపై ఊరేగించారు. ఆలయ ఫౌండరీ ట్రస్టు చైర్మన్ పట్టాభిరామశర్మ, సిద్ధాంతి పాల్గొన్నారు.

పంటల పరిశీలన

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న పంటలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి అరుణ కుమారి పరిశీలించారు. రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఆగ్నేయాస్త్రం, ప్రకృతి సిద్ధమైన కషాయాలను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన వేరుశనగ, వరి, జొన్న పంటలను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సాయి రెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న వేద బ్రాహ్మణులు, గ్రామస్తులు

నేతల ప్రత్యేక పూజలు

కందుకూరు: మండల పరిధిలోని పులిమామిడిలో నూతనంగా నిర్మిస్తున్న శివరామాంజనేయ స్వామి ఆలయ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ పారిజాత, పీసీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రశాంతిరెడ్డి, కార్పొరేటర్లు బాల్‌రెడ్డి, ఆర్.సంతోషిరెడ్డి, మానికరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా సెక్రటరీ అఫ్జల్‌బేగ్, శ్రీధర్, మాజీ సర్పంచ్ దేవిపాండుగౌడ్, దీక్షిత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎం.రమేశ్, నాయకులు మల్లయ్య, రమేశ్, మహేందర్, రవీందర్, పి.సుధాకర్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, గణేశ్, నారాయణ, యాదయ్య, చిన్నరాజు జాల పాండు, తిమ్మగల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సదస్సుకు తరలిరండి

అబ్దుల్లాపూర్‌మెట్: ఈనెల 12వ తేదీన నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సుకు ఉద్యమకారులు పెద్దఎత్తున తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ అధ్యక్షుడు సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ వెంకటేశం గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు.. పెంటాచారి, సుఖేందర్, రవీందర్, మల్లేశ్, కృష్ణ, నర్సింగ్‌రావు, మైసయ్య, శేఖర్ పాల్గొన్నారు.